విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 03, అక్టోబరు 2024

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై కూటమి పార్టీలు స్పష్టమైన వైఖరి తెలపాలి

ప్రజాప్రతినిధులు వారి ద్వంద వైఖరి విడనాడకపోతే ఇళ్ళను ముట్టడిస్తాం..!

విశాలాంధ్ర-అనంతపురం: విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సురేష్‌లు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ రాజారెడ్డి పూలమాల వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. బిజెపి మూడవసారి అధికారంలోకొచ్చిన తర్వాత ఉక్కు పరిశ్రమలాంటి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి వేగవంతం చేసిందన్నారు,ఉక్కు పరిశ్రమను నష్టాలలోకి నెట్టడానికి ఉత్పత్తి సామర్థ్యం తగ్గించి మరింత నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు.కార్పోరేట్ కంపెనీలకుఉక్కు పరిశ్రమను దారాదత్తం చేస్తూ వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి పోరాటాలతో సాధించుకున్న పరిశ్రమను కాపాడుకోవాలన్నారు,విశాఖ ఉక్కు పరిశ్రమను "స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్" లో విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉందని ప్రచారం చేస్తూ ఇంకో వైపు 4,290 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు,మరోవైపు 2,500 మంది కార్మికులను విఆర్ఎస్ ఇస్తామంటూ ప్రచారం జరుగుతోందన్నారు,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వమని జెప్పిన టీడీపి ,జనసేన ఎన్ డి ఏ కూటమి పార్టీలు వారి మాట మార్చకుండా విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వకుండా చూడాలన్నారు,రాష్ట్రంలోని ఎంపీ లు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేసేలా పార్లమెంటులో పోరాటం చేయాలన్నారు,లేనిపక్షంలో ప్రజాప్రతినిధుల ఇళ్ళను ముట్టడిస్తామన్నారు. ఈ దీక్షలకు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్ళాయ్ స్వామి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన,పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు,ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్,బిసి విద్యార్థి యువజన సంఘాల అధ్యక్షులు కేశవ,మనోజ్ సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజి,నగర కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐ టీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి,జిల్లా ఉపాధ్యక్షులు రాజు,శ్రీనివాసులు,ఏఐటీయూసీ నాయకులు అక్బర్, కృష్ణానాయక్, వెంకటేష్, రఫీ, ప్రసాద్, రామాంజి, సిఐటియూ నాయకులు ఎర్రిస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రిష్టిపాడులో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగూరు మండల పరిధిలోని క్రిష్టిపాడులో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా బుధవారంసీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులతో కలిసి స్కూల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు.ఈసందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ శాంతి, అహింస మార్గం ద్వారానే భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ ఎన్నోఉద్యమాలు చేసి బ్రిటిష్ వారి నుండి విముక్తి చేశారు.కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, సీపీఐ నాయకులు అల్లా బకాష్, శేష గోపాల్, ఆది రంగారెడ్డి, బాలగంగన్న, గూండా ఓబులేష్, చారు వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల దొంగల అరెస్టు

విశాలాంధ్ర-తాడిపత్రి: వరుస ఇండ్ల దొంగతనాల కేసులో ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్డీపీవో రామకృష్ణుడు బుధవారం మీడియా ముఖంగావెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇగుడూరులో ఇటీవల వరుస దొంగతనాలు జరిగినకేసులో అదే గ్రామానికి చెందిన దాసరినరేంద్ర,ఆర్.ఎస్.కొండాపురం మండలం యనమలచింతలకు చెం దిన పిల్లెల భైరవుడులను సీఐ శివగంగాధర్‌రెడ్డి తన సిబ్బందితో కలసి అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2.50 లక్షల విలువగల బంగారు ఆభరణాలు, రూ.95వేలు నగదు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. ప్రజలు ఇండ్లకు తాళాలేసి ఊర్లకెళ్లే సమయంలో ఇంటిలో విలువైన ఆభరణాలు, నగదును తమ వెంట తీసుకు వెళ్లడం లేక బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈసమావేశంలో సీఐ శివగంగాధర్‌రెడ్డి, ఎస్ఐ కాటమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలు వలసలు వెళ్లకుండా గ్రామీణ అభివృద్ధి చెందేలా పనులు చేపట్టండి

విశాలాంధ్ర-పుట్లూరు: మండల పరిధిలోని అరకటి వేముల గ్రామం నందు 2025-26సంవత్సరం సంబంధించి ఉపాధి హామీ పథకం పనులు ఎంపిక గురించి గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో సీపీఐ పార్టీ అనుబంధ సంఘమైన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్దయ్య పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం పౌరునికి పనిచేసే హక్కు అనుగుణంగా పని కల్పన చట్టబద్ధం చేస్తూ 2005లో కమ్యూనిస్టు పార్టీలో మద్దతుతో ఏర్పాటైన ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. దీని ప్రకారం గ్రామీణ కూలీలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని కనీస వేతన చట్టాన్ని అనుసరించి కూలి రేటు చెల్లించాలని గ్రామాల్లో కూలి దొరకక ఇల్లు వదిలి పెట్టి వలసలు వెళ్ళకుండా అక్కడే పనులు

చేయడంతోపాటు పల్లెల అభివృద్ధి కూడా సాధ్యమవుతుందనే లక్ష్యంతో పనుల ఎంపిక నిధులు నిర్వహణ అధిక శాతం గ్రామీణ పంచాయితీల ద్వారానే జరుగుతున్నదని 99 శాతం కేంద్ర నిధుల ద్వారానే ఈ పథకం దేశవ్యాప్తంగా కొనసాగుతున్నదని. గ్రామీణ పేదలకు ఇది ఒక వరమని పని కల్పన ద్వారా గ్రామీణ అభివృద్ధితో పాటు పేదరికం తగ్గించడానికి ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయించుకోవాల్సిన రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ పథకం అమలు వల్ల గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడ్డాయని, వారి జీవితాల్లో వెలుగు నిండాయని కేంద్రంలో బిజెపి అధికారుల చేపట్టిన నాటి నుంచి ఈ పథకాన్ని క్రమంగా నిధులు తగ్గి వస్తున్నదని. కేంద్ర బడ్జెట్ లో భారీగా కోతలు పెట్టడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో అరకొరగా పనులు చేపడుతున్నారని వలసల నివారణ కోసం తెచ్చిన ఈ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేదని. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే బిజెపి ప్రభుత్వం ఉద్దేశమని చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కావున అరకటవేముల గ్రామం నందు హెచ్.ఎల్.సి కాలువలో ఉపాధి హామీ పథకం ద్వారా పూడిక తీసి కంపచెట్లు తొలగించాలని,అలాగే గ్రామాల్లోని రైతులు పొలాలకు పోవుదారులలో ఇరువైపులా కంపచెట్లు తొలగించాలని,జాజికొండ వాగు ముళ్ళకంప చెట్లు తొలగించి పూడిక తీయాలని, సన్నకారి రైతుల పొలాలలో రాళ్లు తొలగించే విధంగా చూడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఓబుళపతి, బలరాముడు, రంగయ్య, సూరి, కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.

యోగా విద్యార్థికి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-ఉరవకొండ: కర్నూలు పట్టణంలో ఈనెల 5,6,7, తేదీల్లో యోగా భారత్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి యోగాపోటీలకు జిల్లా నుంచి సబ్ జూనియర్ కేటగిరి కింద ఎంపికైన ఉరవకొండ విద్యార్థిని భరణికి యోగ దుస్తులు మరియు ప్రయాణ ఖర్చులకు సంబంధించి విశ్రాంతి ఎంపీడీవో గణేష్ బాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గణేష్ బాబు..నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో భరణి యోగాలో శిక్షణ పొందుతుందని తెలిపారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు

విశాలాంధ్ర-కూడేరు: ఉపాధి హామీ పనులు పై అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి పనులపై గుర్తించి పనులు గుర్తించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను మనం ఆదరించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వయో వృద్ధులను మనమందరం గౌరవించి ఆదరించడంద్వారానే వారికి మనమిచ్చే గొప్ప గౌరవమని మిలీనియం బాప్టిస్ట్ సంఘం, మిలీనియం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ రెవరెండ్ డా. కేజే విజయ్‌కుమార్ అన్నారు. మిలీనియం చారిటబుల్ ట్రస్ట్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవం, గాంధీ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా ఎస్కే వర్సిటీ, అకుతోటపల్లిలోని అమ్మఒడి వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కేజే విజయ్ కుమార్, ట్రస్ట్ సభ్యులు సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ సమాజంలో అనాథలైన వయోవృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ట్రస్ట్ ముందుంటుందని తెలిపారు. విజయవాడలో జరిగిన వరదల వల్ల నష్టపోయిన వారి కుటుంబాలను కూడా ఈట్రస్ట్ ద్వారా సహాయం సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. గాంధీజయంతి బయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు తమ వంతు సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డా.మణి మంజుల, పాస్టర్ అనోక్, సుంకన్న, దేవరాజ్, ఆనంద్, ప్రవీణ్, సుమిత్ర, సులోచన, మరియమ్మ, మార్తమ్మ, లుదియమ్మ, భాగ్యవతి, టబిత, రాణి, జాన్సీ, వైలెట్, చిన్ని, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోను సత్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురం జిల్లా కేంద్రం కళ్యాణదుర్గం రోడ్‌లోని కక్కలపల్లి కాలనీలోని సెయింట్ ఆన్స్‌స్కూల్‌లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఈ కార్యక్రమంలో శింగనమల మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నిర్మల కుమారిని జిల్లా జ్యూరీ కమిటీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు చేసిన స్వచ్ఛతా హీ సేవ- 2024 కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచినందుకు ఎంపీడీవో నిర్మల కుమారిని శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

జాతీయ స్థాయి యోగ విభాగంలో కాంస్య పతకం

విశాలాంధ్ర-అనంతపురం: జాతీయ స్థాయి యోగ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా మహిళా కానిస్టేబుల్ ను జి.దీపను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. చత్తీఘడ్ రాష్ట్రం భిలాయి పట్టణం అగ్రసేన్ భవన్ లో సెప్టెంబరు 23 నుండి 27 వ తేదీ వరకు ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్‌లో యోగా విభాగంలో పోటీలు నిర్వహించారు. ఏపీ పోలీసు శాఖ కు మొత్తం19 పథకాలు వచ్చాయి. అందులో లిఆర్టిస్టిక్ యోగ గ్రూపు (వయస్సు 35-45)మహిళ విభాగంలో అనంతపురం మహిళ పోలీసు స్టేషన్‌కు చెందిన జి. దీప మూడో స్థానంలో నిలిచారు. మహిళా విభాగంలో కాంస్య పథకాలు సాధించారు. జి.దీపకు సాధించిన పతకాన్ని ధరింపజేసి ఎస్పీ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సత్కారం చేశారు. గుంతకల్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్. పులి బాబు ఆర్టిస్టిక్ గ్రూపు పురుషుల విభాగంలో (వయస్సు 28 టూ 35) ఐదవ స్థానంలో నిలిచారు. ట్రెడిషనల్ యోగాసన పురుషుల విభాగంలో (వయస్సు 35-45) అనంతపురం డి.టి.సి. కి చెందిన ఎం.చలపతి 15 వ స్థానంలో నిలిచారు. వీరిని ఎస్పీ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఎస్బీ సి.ఐ.లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఆర్.ఐ. రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు సహాయ నిధి చెక్ అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. విజయవాడ వరద బాధితులకు అనంతపురం నియోజకవర్గానికి సంబంధించిన దాతలు అందించిన మొత్తాన్ని చెక్ రూపంలో మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలన్ని పిలుపుతో పలువురు దాతలు పెద్ద ఎత్తున సాయం అందించారు. ఇందులో ఏఎస్ఆర్ మండి ఎండి గురు, సిఆర్పి మండి ఎండి అమర్, సెవెన్ హిల్స్ మండి ఎండి శీనలు ఐదు లక్షల రూపాయలు, రాజహంస బిల్డర్స్ అధినేతలు శ్రీనివాసులు, శేఖర్, సాగర్ లు అందజేసిన మూడు లక్షల రూపాయల చెక్కుతో పాటు వైయస్సార్ కన్స్ట్రక్షన్స్ ఎండి శివారెడ్డి అందజేసిన 1లక్ష, అనంతపురం ఆయిల్ మిల్లర్స్ అండ్ సప్లయర్స్ వారు అందించిన 1లక్ష రూపాయలు చెక్కును, అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఫెలోషిప్ కమిటీ మెంబర్స్, టిడిపి నాయకుడు శివరాం హెటల్ యజమాని రాఘవేంద్ర చౌదరి మరియు శ్రీ వాసవి వారు అందజేసిన మొత్తం రూ.11,28,100 చెక్కును నారా లోకేష్ కు అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవను మంత్రి లోకేష్ అభినందించారు. మరోవైపు అర్బన్ నియోజకవర్గంలోని పలు సమస్యల్ని లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాల్టీ ఉన్న సమస్యల్ని, అలాగే నిధుల మంజూరు అంశాల గురించి చర్చించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ల గురించి చర్చించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అన్ని అంశాలకు మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీటిపై తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు.

గ్రీన్ భారత్ ఉద్యమానికి సాయపడదాం

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు మరియు స్వచ్ఛత ఈ సేవ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్-స్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ నేతృతంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలకు గత నెల సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం అనేక ప్రాంతాలను శుభ్రపరచడం మరియు మొక్కలు నాటడం, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వీటిలో యువత పాత్ర అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ పటాలకు పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించి తదుపరి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కే .మహేంద్ర జిప్సిల్ల నందిత కేంద్రీయ విద్యాలయ విద్యార్థి సుంకర నవని ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో అగ్రగామిగా నిలిచిన ఎల్ఐసి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ)60 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అనంతపురం లోని ఎల్ఐసి మెదటి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లియాఫి జెండాను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు ఎగుర వేశారు.ఆ సందర్భంగా వారు ఏజెంట్లను ఉద్దేశించి మధు బాబు మాట్లాడుతూ దేశంలోనే ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ఐసి అగ్రగామి సంస్థగా ఉండడానికి ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది ముఖ్య కారణమని కొనియాడారు. ఐఆర్‌డిఏ ఆధ్వర్యంలో త్వరలో ఇన్సూరెన్స్ రంఘంలో అనేక మార్పులు వస్తున్నాయని వాటిని ధీటుగా ఎదుర్కోవడానికి ఏజెంట్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఏజెంట్లు యొక్క సమస్యలనె కాకుండా ప్రజల సమస్యల పైన కూడా లియాఫి స్పందిస్తుందని అందుకు ఉదాహరణగా గత నెలలో విజయవాడలో వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద నాలుగు లక్షలు రూపాయలు ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. భారతదేశంలో మొత్తం 15 లక్షల మంది ఏజెంట్లు ఆఫీస్ సిబ్బంది పాలసీదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ నందీశ్వర్ గారు ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు సూరిబాబు,లియాఫీ కడప డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎస్ తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశులు,కోశాధికారి బీ మల్లికార్జునయ్య, జిల్లా కేంద్రంలోని రెండు బ్రాంచ్ నాయకులైన బాలం భాస్కర్, బాలకృష్ణ, వెంకట్ నాయుడు, ఆదినారాయణ, యాహియబాబు,శ్రీనివాసులు తదితర ఏజెంట్లు పెద్ద ఎత్తున పాలొన్నారు.

జాతిపితను స్మరించుకోవడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గంటౌన్: జాతిపిత మహాత్మా గాంధీ ని దేశ ప్రజలు స్మరించుకోవడం మనందరి బాధ్యతాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి పేర్కొన్నారు. గాంధీజయంతి సందర్భంగా వారివ్యక్తిగత కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాప్తాడు: జాతిపిత మహాత్మాగాంధీ ప్రపం

చానికి మార్గదర్శకులని తహశీల్దార్ పి.విజయకుమారి పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ చెన్నకేశవులు, వీఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మిద్దామని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయంలో బుధవారం జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈసందర్భంగా స్వాతంత్ర సమరంలో గాంధీజీ అందించిన విశేష సేవలు కొనియాడారు. సర్పంచు తిరుపాలు, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, గంగలకుంట కిష్ట, జయరాముడు, రామకృష్ణ, వెంకటరాముడు, స్వర్ణక్క, ఫీల్డ్‌అసిస్టెంట్లు తలారి శివ, నాగభూషణం, డీలర్ మద్దిలేటి తదితరులు ఉన్నారు.

హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 విద్యార్థుల ఆధ్వర్యంలో గాంధీజయంతి చేపట్టిన వేడుకలకు ముఖ్య అతిథి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ టి.విష్ణువర్ధన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హేమసాగర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు: దేశానికి మహాత్మాగాంధీ చేసిన సేవలు ఎనలేనివని మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు కొనియాడారు. ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో బుధవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కన్వీనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బి.వెంకటనారాయణ, గుజ్జుల ఓబుళపతి, హనుమప్పచౌదరి, మంగళ ఆనంద్, కార్తీక్, చికెన్ వలీ మాజీ ఉపసర్పంచ్ ఆదెప్ప, మనోహర్, ఓబులపతి, లక్ష్మీదేవమ్మ, వడ్డే సరళ, డీలర్లు సుధాకర్, ఓసూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గాంధీ సర్కిల్లో బుధవారం దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు పెయింటర్ భాషా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం లో దూదేకుల సేవా సంఘం సెక్రటరీ పెద్దహాజీ ట్రెజరర్ డీకే హుస్సేన్ సభ్యులు నాగవీరయ్య, బాబయ్య, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

పప్పూరు రోడ్డు, శ్రీనివాసపురంలో ఉన్న సౌభాగ్య సింధు అనాథ బాలురఆశ్రమంలో బుధవారం లైన్స్ క్లబ్, మహిళా లైన్స్‌క్లబ్స్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిరాశ్రయులకు పండ్లు, పేస్ట్, బ్రష్ పంపిణీ చేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మహిళా లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు అనురాధ చెప్పారు. లైన్స్ క్లబ్ సెక్రటరీ ఎం. రాజానాయుడు, జి.హరినాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి, వాణి, శివారెడ్డి ఆశ్రమం నిర్వాహకులు రవీంద్ర, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న గాంధీజీ విగ్రహానికి బిజెపి మండల కన్వీనర్ చింత చౌడయ్య ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ నాయకత్వంలో అహింస మార్గాన బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రం తెచ్చారని యాడికి బిజెపి మండల కన్వీనర్ చింత చౌడయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోక్ష అధ్యక్షుడు తిరంపురం జగదీష్, యాడికి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు తీరంపురం నీలకంట, కార్యదర్శి సురేష్, రామాంజనేయులు, శంకర్, నరసింహ, సాయి తదితర బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి: మాస్టర్ వీవర్స్ తగ్గించిన చీరల

కూలి రేట్లు పెంచేలా మాస్టర్ వీవర్స్ కు మంచి బుద్ధీ ప్రసాదించాలని జాతిపిత మహాత్మా గాంధీని జాతీ య చేనేత ఐక్యవేదిక సంఘం అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ మామిల్ల నారాయణస్వామి వేడుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా జాతీయ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పట్టుపోగులతో మాల, పూలహారాలు వేసి, బుధవారం ఘనంగా నివాళులర్పించారు. జాతీయ చేనేత ఐక్యవేదిక తాడిపత్రి ఇంచార్జ్ వేల్పుల మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు పొట్లూరు నరసింహయ్య, పప్పు వెంకటేష్, హాజీపీరా, పామిశెట్టి గోపీనాథ్, లెజెండ్ వెంకటస్వామి, ఆంజనేయులు, కుల్లాయరెడ్డి, రామాంజనేయులు, ఉక్కిసల లక్ష్మీ నారాయణ, మధు ఆచారి, బోనాల తిరుపతయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షి ఖాదీ గ్రామీణ సేవా సంస్థ అధినేత గుండా నారాయణ స్వామి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చెసి పూల మాలలు వేసి మహాత్మ గాంధీ అమర్ రహే అంటూ నినాదాల చేశారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. సుమారు 400 మందికి అల్పాహారం తయారు చేసి అక్కడికి వచ్చిన వారికి పెట్టారు.

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం సమీపంలో గుత్తికోట రైల్వే స్టేషన్‌వద్ద బుధవారం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గుత్తి రైల్వే ఐ.ఓ.డబ్లు అధికారి నాయక్, స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాకం శ్రీకాంత్, రైల్వే అధికారులు, హాజరయ్యారు. రైల్వే అధికారులు మనోజ్, సిబ్బంది ప్రసాద్ రెడ్డి, విజయానంద్, గుత్తికోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షులు సుధాకర్‌నాయిడు, ఆటోయూనియన్ నాయకులు నాగార్జున, సురేష్, నజీర్, భాషా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని అన్ని గ్రామపంచాయతి లో బుదవారం మండల నాయకులు జాతీయపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులాపురం సర్పంచు మల్లికార్జున, మాజి సర్పంచ్ వెంకటేశ్, లాయర్ పోంపాపతి, కందేర్, తిప్పే స్వామి, మహేష్, పంచాయతి కార్య దర్శి హైమవతి, సుదీర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శెట్టూరు: భారతదేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బ్రిటిష్ సామ్రాజ్యంపై, అనేక పోరాటాలు చేసి, స్వాతంత్రం సాధించిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఎంపీపీ శ్రీమతి లక్ష్మీదేవి, ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామారావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు గాంధీ జయంతి పురస్కరించుకొని చిత్రపటం పూలమాలవేసి నివాళులర్పించారు.

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జాతిపిత మహాత్మా గాంధీ

155వ జయంతి వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈసంధర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి తాహసీల్దార్ మునివేలు, పూలమాలలు వేసి వివాళులు అర్పించారు.

విశాలాంధ్ర-అనంతపురం: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. జిల్లా జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గాంధీ మహాత్మా జయంతి వేడుకలు నిర్వహించారు.

మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో అధనపు ఎస్పీ డి.వి. రమణమూర్తి, ఎస్బీ సి.ఐ.లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, రాయదుర్గం రూరల్ సి.ఐ.వెంకట రమణ, ఆర్ఐ. రాముడు, కనేకల్లు ఎస్సై నాగమధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ఐ జాఫర్, లక్ష్మి నారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కూడేరు: మండలవ్యాప్తంగా అన్ని గ్రామా

ల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ను ఘనంగా జరుపు కొన్నారు పీఏబీఆర్ డ్యామ్‌లో సత్యసాయి శ్రీరామ్ రెడ్డి తాగునీటి కార్మికులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్మికులందరూ నివాళులర్పించి తాగునీటి కున్న సమస్యల గురించి కార్మికుల కున్న జీతాలు ఈపీఎఫ్ గురించి తొందరగా చెల్లించేటట్లు చర్య తీసుకోవాలని మహాత్మా గాంధీని వేడుకున్నారు.

విశాలాంధ్ర-అనంతపురం: జాతిపిత మహాత్మా గాంధీ

జయంతి వేడుకలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా,ఈ.బి.దేవి కార్యాలయం నందు గాంధీ జి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , సూపరిండేంట్స్ విజయభాస్కర్ రెడ్డి తశ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,గురువారం 03, అక్టోబరు 2024

4న చుక్కల భూముల సమస్య పరిష్కారానికి ఛలో అమరావతి

సీపీఐ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాసులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: చుక్కల భూముల సమస్య పరిష్కారం చూపాలని ఈనెల 4న ఛలో అమరావతి కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు బుధ వారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దీర్ఘకాలంగా నెలకొన్న చుక్కల భూముల సమస్య పరిష్కారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్‌లను కలవనున్న ట్లు తెలిపారు. ఈ నెల 4న సీపీఐ మద్దతుతో మండలరైతులు చేపట్టిన ఛలోఅమరావతి కార్య క్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. గత ఆరేళ్లుగా మండ లంలో వేలాది ఎకరాలు 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చ బడి,వాటికి చుక్కలు విధించబడి నేటికీ అవి రిజిస్ట్రేషన్‌కు నోచుకోకుండా పోయినవిషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో తమ ఆర్థిక ఇబ్బందుల నడుమ తమ భూములు, ఇళ్ల స్థలాలు అమ్ముకోలేక, కనీసం బ్యాంకుల్లో తనకా పెట్టి దీర్ఘకాలిక రుణాలు కూడా పొందే అవకాశం లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల కేంద్రమైన ముది గుబ్బతో పాటు మండలంలో తమ భూములు, ఇళ్ల స్థలాలు, రిజిస్ట్రేషన్‌కు నోచుకోక నేటికీ అమ్మకాలు కొనుగోలు జరక్క ఆర్థిక సమస్యతో ఇబ్బంది పడుతున్న ఈ చుక్కల భూముల బాధితులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యక్షంగా శనివారం తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురా వడానికి సహకరించాలన్నారు. హాజరయ్యేవారు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలుకు వెళ్లేందుకు అందరూ మధ్యాహ్నం 2 గంటలకే ముదిగుబ్బ రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలన్నారు. ఛలో అమరావతి కార్యక్ర మం విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

క్రికెట్ క్రీడలో ధర్మవరం జట్టు విజయం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్డీటీలో ఏడీసీపీ నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్‌లో భాగంగా ఆడిన క్రికెట్లో ధర్మవరం జట్టు విజయం సాధించిందని టీం లీడర్ శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో హిందూపురం అండర్-15 బాలుర జట్టు, ధర్మవరం అండర్-15 బాలుర జట్టు తల పడ్డాయి అన్నారు. ఇందులో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ధర్మవరం జట్టు 37.3 ఓవర్లలో 213 చేసి ఆలౌట్ అయింది అని,ధర్మవరం జట్టులోని తేజ 92 పరుగులతో సత్తా చాటారన్నారు.హిందూపురం జట్టు బౌలర్ తేజస్వినిసాయి 4 వికెట్లు .అనాథరం బ్యాటింగ్‌కి దిగిన హిందూపురం జట్టు 40 ఓవర్లలో 169/8 పరుగులు చేయడంతో ధర్మవరం జట్టు 44 పరుగుల తేడతో విజయం సాధించింది అని తెలిపారు. హిందూపురం జట్టులోని యష్ 46(83) పరుగులు చేశాడన్నారు. ఈ కార్యక్రమం రసవత్తరంగా కొనసాగింది, అధిక సంఖ్యలో క్రీడాకారులు కూడా పాల్గొన్నారు.

మున్సిపల్ టీచర్ల సమస్యలు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడ రేషన్ రాష్ట్ర కేంద్రం పిలుపు మేరకు ధర్మవరం పట్టణ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికై సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు మున్సిపల్‌టీచర్లకు మాత్రం వర్తించడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ హైస్కూల్స్‌లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేక ఇబ్బందులు పడుతుంటే..3,4,5 తరగతులను విలీనం చేశారు కానీ, ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్‌లను ఇవ్వలేక పోవడం ఎంత వరకు సమంజసమన్నారు. పదోన్నతులు, బదిలీలు సక్రమంగా జరగడంలేదని, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ మండల విద్యాధికారి పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీల్లో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకుగాని, ఖాతాల్లో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించుకునేందుకు గాని అవకాశం లేకుండా పోవడం దారుణమన్నారు.ఈసమస్యలపై ఎన్ని మార్లు ప్రాతినిధ్యం చేసినా, అవి పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్యా చరణ చేపట్టామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా మున్సిపల్ కార్యా లయం ఎదుట సత్యాగ్రహ దీక్ష విజయ వంతమైం దని ధీమా వ్యక్తం చేశారు. కార్యదర్శులు హరికృష్ణ, సాయి గణేష్, నాయకులు లక్ష్మయ్య రాంప్రసాద్, రామాంజ నేయులు ఆంజనేయులు, మేరీ వరకుమారి,లతా దేవి, నాగేంద్రమ్మ, మణిమాల, విజయ రాణి , నాగేంద్ర కుమార్, సకల చంద్రశేఖర్, సురేష్, వినయ్ కుమార్, గోపాల్ రెడ్డి ,హరి శంకర్ , అమర్ నారాయణరెడ్డి లక్ష్మీనారాయణ , కృష్ణ కిషోర్, రామకృష్ణారెడ్డి, రాము నాయక్ ,సాయినాథ్ రెడ్డి, ప్రదీప్ కుమార్, ఖాజా మొహిద్దీన్, ఆంజనేయులు, నాగరాజు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీశుని ఆలయంలో దసరా శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-కదిరి: స్థానిక శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో దసరా శరన్న వరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి తెలిపారు.గురువారం (నేడు) మత్స్యావతారం, 4న కుర్మావతారం, 5న నృసింహ వతారం, 6న శ్రీరామ అవతారం,7న శ్రీకృష్ణావతారం, 8న పరమపద్మనాభావతారం, 9న సరస్వతి,10న మోహిని,11న వెంకటేశ్వర అవతారం (ఆయుధపూజ) కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఏ.వి. నరసింహ చార్యులు, ఏ.వి. పార్థసారధి ఆచార్యులు తెలిపారు.

స్వచ్ఛతా హీ సేవలో..

ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శానిటేషన్, ఇతర విభాగాల్లో పనిచేస్తూ స్వచ్ఛతా హీ సేవకు అహర్నిశలు కృషి చేస్తున్న వారికి టిటి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కార్యనిర్వాహ ణాధికారి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. డిప్యూటీ జిల్లా అధికారి డా.బి.నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ పరిశుభ్రత పాటించాలని కోరారు. గ్రామాలు పట్టణాలు ఎప్పుడైతే పరిశుభ్రత వైపు పయనిస్తాయో అప్పుడు ఆరోగ్యవంతమైనటువంటి సమాజాన్ని నిర్మించడానికి అవుతుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు.

మాజీ మంత్రి పల్లె ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త రామాంజనేయులుఊపిరితిత్తుల వ్యాధికి గురయ్యాడు.విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలు బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా ఆరోగ్య పరిస్థితులను ఆరాతీశారు. ధైర్యంగా ఉండాలని తక్షణ వైద్య ఖర్చులకు రూ. 5 వేలను కార్యకర్తల ద్వారా సమకూర్చారు. అలాగే టీఎన్టీయుసి నియోజకవర్గ అధ్యక్షులు నిజాం తనవంతు సాయంగా వైద్య ఖర్చులకు రూ. 5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాదీ నాగరాజు, మీసేవ సుధాకర్ పాల్గొన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న జ్యోతి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మహాత్మ జ్యోతి రావుపూలే కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి కి వి.ఎస్.ఆర్. ఫౌండేషన్ వారు 2024 విద్య సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికయ్యారు. విజయవాడలోని కమ్యూనిస్టు భవన్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు స్నేహితుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నట్లు మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాల సిబ్బంది తెలిపారు.

ఉపాధి హామీ పనుల గుర్తింపు పై గ్రామసభలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరంనకు సంబందించిన పనులు గుర్తింపు కొరకు గ్రామ సర్పంచ్, అధ్యక్ష తన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో రొళ్ల,రత్నగిరి,బిజీ హళ్లి మల్లినమడుగు,కాకి గుడ్డుగురికి, పంచాయతీ కేంద్రాలలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారుఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపు పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి కృష్ణప్ప,ఎపిఓ ఓబుళప్ప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శి శ్రీనాథ్. వరమేష్ ప్రజలు,ఉపాధి కూలీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండపట్టణంలో బుధ వారం గాంధీ జయంతి సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి వరదసహాయ నిధికోసం పెనుకొండకు చెందిన ప్రగతి, రేవతి, బాబా ఫక్రుద్దీన్, దాద పీర్, బాబా, అరుంధతి, శ్రీలక్ష్మి మహిళా సమాఖ్యాలు కలసి రూ.1.50 లక్షల చెక్కును రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితకు అంద జేశారు. సమాఖ్యాలకు చెందిన మహిళలను, వారికి సహకరించిన వారం దరికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ ఇన్‌స్పెక్టర్

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సత్యనారాయణ ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలో ప్రజలకు మెరుగైనసేవలందించడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే సూచించారు.

రొద్దం ఎంపీపీ మృతి

విశాలాంధ్ర-రొద్దం: మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పి.చంద్రశేఖర్ అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు.కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స బెంగ ళూరులో తీసుకుంటున్నారు. బుధవారం శ్వాస తీసుకోలేక మృతి చెందాడని తెలిపారని బంధువులు తెలిపారు. మృత దేహాన్ని స్థానిక నాయకులు స్వగృహంలో సందర్శించి పూలమాల సమర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యువత గాంధీ..లాల్ బహదూర్ శాస్త్రిలను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: నేటియువత మహాత్మగాంధీ.. లాల్ బహుదూర్ శాస్త్రీలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చేనేత సంఘం గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి చెన్నంపల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌బాబు, గంగాధర్, శ్రీనివాసులు, బాలరంగయ్య, సురేష్ శ్రీనివాసులతోపాటు అధిక సంఖ్యలో చేనేత కార్మికుల పాల్గొన్నారు.

అవోపా ఆధ్వర్యంలో.. ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ అయిన ఆవోపా వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆవోపా అధ్యక్షులు డా.సిబా నగేష్‌గుప్తా ఆధ్వర్యంలో సభ్యులతోపాటు గాంధీ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో అవోపా ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, సభ్యులు ఓ వి ప్రసాద్, బీమ్ శెట్టి కృష్ణమూర్తి, దోరణాల సాయి, గణేష్, సృజన్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ సేవా సంఘం, ఆదర్శ పార్కు ఆధ్వర్యంలో.. గాంధీ జయంతి వేడుకలు పట్టణంలోని పీఆర్టీ వీధిలోని ఆదర్శ సేవా సంఘం, ఆదర్శ పార్కు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ కేశవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శానిటరీ సెక్రెటరీ శివ పాల్గొన్నారు. భీమిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ త్వరలో అబ్దుల్ కలాం ఉద్యానవనం త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బాలం పద్మనాభం, చెన్నా ప్రకాష్, గుద్దుటి నాగర్జున, హేమంత్ కుమార్, మారుతి, నాగరాజు, శ్రీరాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో... ఏపీసిసి చీఫ్ షర్మిల ఆదేశాల మేరకు జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ఈనాయతుల్లా పిలుపుమేరకు, పట్టణ మైనారిటీ అధ్యక్షులు కలీం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగాచేపట్టారు. గాంధీ సర్కిల్లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కుల మతాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి శక్తుల నుండి దేశాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని రక్షించాలని మతసామరస్యం కాపాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు కలీం పట్టణ మైనారిటీ అధ్యక్షులు జాఫర్ వలి మండల కన్వీనర్ సాయిరాజ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో... చరిత్ర మరిచిపోలేని మహానుభావుడు మహాత్మా గాంధీఅని, వారి అడుగుజాడల్లో మన మందరం నడవాలని తెలుగుదేశంపార్టీ నాయకులు పేర్కొన్నారు. గాంధీనగర్ సర్కిల్లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడిపి శ్రేణులు మాట్లాడుతూ గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని వారు తెలిపారు.వారి చూపిన శాంతి మార్గంలో ప్రజలందరూ ముందుకెళ్లాలని తెలిపారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ..లాల్‌బహుదూర్ శాస్త్రి లాంటి మహానుభావులు చూపిన బాటలో అందరూ నడవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్‌బాబు పేర్కొన్నారు. గాంధీ నగర్‌లోని మహాత్ముడి విగ్రహానికి లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...

నేటి యువత మహాత్మా గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందడుగులో ఉండాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు జైసింహ ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ సత్రశాల ప్రసన్నకుమార్‌లు తెలిపారు. మార్కెట్, గాంధీ సర్కిల్లోని గాంధీ విగ్రహాలకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోలీ గాల్ల వెంకటేశులు, శివయ్య, రత్నశేఖర్‌రెడ్డి, రమేష్, డా.వివేక్, మనోహర్‌గుప్తా, కృష్ణమూర్తి, విజయభాస్కర్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్‌లో.. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చార్టర్ మెంబర్ పళ్లెం వేణుగోపాల్, మోహన్దాస్, గోశే రాధాకృష్ణ పాల్గొని గాంధీజీ జీవిత విశేషాలు తెలిపారు. లయన్స్ క్లబ్‌లోని మధు, అంజినమ్మ, స్మశాన వాటికలో సేవలు అందిస్తున్న వెంకటేష్, శానిటరీ సిబ్బంది సాయి ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో.. ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాలేజీ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా, కార్యదర్శి అశోక్‌కుమార్ ట్రెజరర్ శ్రీనివాసులు, మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి తదితరులు గాంధీ చేసిన సేవలను నేడు అందరూ స్మరించుకుంటూ ఆయన మార్గంలో అందరూ నడవాలని తెలిపారు. యువజన సంఘం అధ్యక్షులు అంబటి అవినాష్ గ్రంథే శ్రీనివాసులు ప్రసాద్, మధు రాజా గోవింద లక్ష్మీనారాయణ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కేహెచ్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో : మహాత్మా గాంధీ జయంతి

వేడుకలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా అనే పదముకు గాంధీ చేసిన సేవ, కృషికి వచ్చిన బిరుదుగా మన దేశానికి వచ్చిన గౌరవం గాంధీ అని తెలిపారు. విద్యార్థులు అధ్యాపకులు కళాశాల నుండి పలు కూడలిలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం కూడలిలో దగ్గర గాంధీ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు.

శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో : గాంధీజీ లాల్ బహుదూర్ శాస్త్రి బాటలో నేటితరం విద్యార్థులు నడవాలని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని డిగ్రీ కళాశాల డైరెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, కరెస్పాండెంట్ వాసవి భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో ఏవో అండ్ ఇంచార్జ్ రమేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పలుచోట్ల గాంధీ జయంతి,...

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని పలుచోట్ల మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, కోడికొండ చెక్ పోస్ట్ జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నందీష్, అశ్వత్థప్ప, నాగేంద్ర, నాగరాజు, ఆదిమూర్తి, మంజునాథ్, జనసేన నాయకులు రమణ, చిన్న ప్రవీణ్ , అగ్గి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజీ జయంతి

విశాలాంధ్ర-కదిరి: జాతిపిత మహాత్మాగాంధీ,లాల్ బహాదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక రాణిపేట పాఠశాల వద్ద గాంధీ విగ్రహనికి పూల మాలలు వేసిన అనంతరం మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ అన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని, సత్యము,అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని తెలిపారు. చేత కర్రబట్టి,నూలు వడకి, మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ అన్నారు.లాల్ బహాదూర్ శాస్త్రి దేశ రెండో ప్రధానమంత్రి గా దేశానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈవో ఆర్ డి రాజేందర్, ఏపీఓ రమణారెడ్డి , బిజెపి నాయకులు గద్దం ఓబి రెడ్డి, గద్దం మోహన,సత్య సాయి జిల్లా యువ మోర్చా కార్యదర్శి నయీమ్,రమేష్ నాయుడు,రాము, అమీర్, గంగాధర్‌రెడ్డి బీజేపీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హిందూపురం : ఆ మహనీయుడు మన

దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, పట్టణంలోని పైప్ లైన్ రోడ్ లో గల బాలాజీ విద్యార్థర్ ఉషోదయ పాఠశాలలో కరస్పాండెంట్ కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఏజీఎం రవీంద్రారెడ్డి, ప్రిన్సిపల్ శివరాం, పరిపాలన అధికారి అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అగళి : గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూల మాల లేసి ఘనంగా నివాళులర్పించారు.మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గఇన్చార్జ్ గుందుమల తిప్పేస్వామి జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా "స్వచ్ఛత హి సేవా"స్వభావ్ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత **'ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ఉమేష్ పాల్గొని గ్రీన్ బ్రాండ్ అంబాసిడర్'**లకు శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే అగళి రైతుసేవా కేంద్రంలో ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందించే "ఉలువలు రైతులకు పంపిణీ" చేశారు.,ఆయనతో పాటు ఎపిఓ శివన్న, పంచాయతీ సెక్రటరీ రంగనాథ్,ఐసీడిఎస్ సూపర్ వైజర్ లీలావతి రైతు సేవా సహాయకులు చంద్ర, టిడిపి నాయకులు కమ్మరి శివన్న, మల్లికార్జున, జయన్న, సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప,కరియన్న, జయరాం, శ్రీనివాస్, గోవిందరాజు, రంగనాథ్, బసవరాజు, దాసేగౌడ,అధికారులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు అగళి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లోకేష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రంగనాథ్, దేవరాజ , ప్రింటింగ్ ప్రెస్ రాజన్న, బీటీ వన్నేష్ , మహాలింగప్ప, మారుతి ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీల నాయకులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కరుణాకర్ గౌడ్, కవిత ఓబన్న, శివరుద్రమ్మ, హనుమంతరాయప్ప, ఆయా పార్టీల నాయకులు, మాజీ ఎంపీటీసీ భోజరాజు, రామాంజనేయులు,సి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు హరీష్, అజయ్,అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు నాగవేణి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో నాలుగు రోడ్ల కూడలిలోని మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేశారన్నారు స్వాతంత్రం దేశానికి వచ్చిందన్నారు. బుధవారం స్వేచ్ఛగా ప్రజలు ఉన్నారంటే వారి పుణ్యమేనన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పార్థసారథి, ప్రకాష్, వెంకట నారాయణ, నాగేంద్ర, శంకర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: జనం కోసం జన్మించిన మహా

త్ముడు మహాత్మ గాంధీ అని మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం.. గాంధీసర్కిల్ వద్ద మహాత్మా గాంధీ జయంతిని నమస్కరించుకొని మంత్రి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసిన దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యమే లక్ష్యంగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని తెలిపారు. సత్యం, అహింస ఆయుధాలుగా చేసుకొని మనకు స్వాతంత్ర్యాన్ని అందించిన బాపూజీ మన ధర్మపోరాటానికి స్ఫూర్తి అని తెలిపారు.

సమాజంలో మీబాధ్యత వెలకట్టలేనిది.. పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేవని,ప్రజల ఆరోగ్యం,ఆనందం మీ చేతుల్లోనే ఉందంటూ వారితో కలిసి మంత్రి చీపురుపట్టి శుభ్రం చేశారు. అనంతరం 30 మంది కార్మికులకు గిఫ్ట్ బాక్స్ లు అందజేశారు.

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణం లోని శ్రీ కృష్ణ

దేవరాయ జూనియర్ కళాశాల, ఎస్‌వివిఎం డిగ్రీ కళాశాలల్లో కళాశాలల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మిల అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పి ఓ లు ఆజాద్, రఘునాథ రెడ్డి మరియు బాల మోహన్ ల పర్యవేక్షణలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు జునీద్ భాషా, నంద గోపాల్, అరవింద్, హరీష్, లక్ష్మి, నౌరీన్, దనమ్మ, సుహాసిని, శాంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

పేరుకే మహిళా నాయకురాలు

కోడలు సర్పంచు....మామ పెత్తనం
పదవి మహిళలది...పాలన మగవారిదా..?

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మహిళలకు కేటాయించిన స్థానాల్లో విజయ దుందభి మ్రోగిస్తూ మండల వ్యాప్తంగా మహిళలు పలుచోట్ల వార్డ్ మెంబర్ మొదలుకొని, సర్పంచులు ,ఎంపీటీసీలు తదితర స్థానాలలో విజయం సాధించి పదవులు పొందినారు, ఆ పదవులకు మాత్రం న్యాయం చేయలేకపోతున్నారని పలువురు వాపోతున్నారు కనీసం 10 శాతం మహిళలు కూడా సొంతంగా రాజకీయం చేయడం లేదు. కారణం మహిళలు పదవి పొందిన వారి భర్తలు, మామలు, పాలన వ్యవహారాల్లో అడుగడుగునా అడ్డుపడుతూ సర్వమూ తామే అన్న చందముగా వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర చర్చాంసనీయముగా మారింది. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు వర్తింపజేసి పాలనా వ్యవహారాల్లో భాగస్వాములుగా చేయాలని ప్రయత్నం మంచిదే, అయినా ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. గెలుపొందిన వారి అధికారాలను భర్తలు లేక మామలు ఆమెను కీళ్ల బొమ్మను చేస్తూ ఆడిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, ఇలా ఆధిపత్యం భర్తలు మామలు ప్రదర్శించడం గమనార్హం. ప్రభుత్వ నిధులు మంజూరు చేయడానికి వారి సంతకం తప్పనిసరి మాయమాటలు చెప్పి సంతకాలు పెట్టించి నిధులు డ్రా చేస్తూ మహిళలను ఇంటికే పరిమితం చేస్తున్నారని తెలుస్తున్నది. ముఖ్యంగా మహిళలు రాజకీయాలలో పోటీ చేసి గెలుపొంది తమదైన శైలిలో రాణించగలరు, గ్రామ సభల్లో అధికారుల తప్పులను ఎత్తిచూపుతూ ప్రజా సమస్యలు ప్రతిబింబించేలా స్పష్టంగా మాట్లాడ గలరు కానీ వారికి తగిన గౌరవాన్ని అందిస్తూ పాలించే అవకాశం అందించాలి. అప్పుడే వారి సునీత శైలిలో పాలన అందించే అవకాశం ఉంటుంది. ఏది ఏమైనా చట్ట వ్యతిరేకమైన చర్యలుగా మహిళలకు కేటాయించిన స్థానాల్లో వారి పతులు,,. వారి మామలు,. చలామణి చేయడం సరికాదని రాజకీయ విశ్లేషకులు, సంఘాల

సభ్యులు, మేధావులు భావిస్తున్నారు.

అంధత్వంతో బిడ్డ ఆరోగ్యస్థితి.. గుర్తించలేని తల్లిదండ్రులు

- నెలలు గడుస్తున్నా బరువు పెరగని బాబు
- కిమ్స్ సవీరా ఆస్పత్రిలో విజయవంతంగా శస్త్రచికిత్స

విశాలాంధ్ర-అనంతపురం: ఆ బాబుకు తండ్రి పూర్తిగా అంధుడు. తల్లికి కూడా దాదాపు 50 శాతానికిపైగా అంధత్వం ఉంది. దీంతో, బాబు పుట్టినప్పటి నుంచే తీవ్రంగా ఆయాసం ఉండడాన్ని పాపం ఆ తల్లిదండ్రులు ఇద్దరూ గుర్తించలేకపోయారు. పుట్టిన మూడున్నర నెలల తర్వాత ఇక పాలు కూడా తాగలేని పరిస్థితి రావడం, ఆయాసం శబ్దాలు వినిపించడంతో అప్పుడు బంధువుల సాయంతో అనంతపురంలోని ఓ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ బాబును పరీక్షించిన కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ ఎ.మహేష్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఆబాబుకు పుట్టుకతోనే అత్యంత తీవ్రమైన సమస్య ఉందన్నారు. పొట్టలో ఉండాల్సిన కొన్ని ముఖ్యమైన అవయవాలు ఊపిరి తిత్తుల స్థానంలో ఏర్పడ్డాయని, వాటిలో కాలేయంలో కొంత భాగం, ప్లీహం (స్ప్లీన్), కొంతమేర పేగులు కూడా ఉన్నాయి. దాంతో ఊపిరితిత్తు లకు తగినంత స్థలం దొరక్క అవి బాగా కుచించుకుపోయాయని తెలిపారు. ఫలితంగా బాబు పెరగాల్సినంత బరువు కూడా పెరగలేదని, పుట్టినప్పుడు 3.8 కిలోల బరువు ఉండగా, తర్వాత మూడు నెలల్లో కనీసం రెండు కిలోలు పెరగాలి. కానీ, తీసుకొచ్చేసరికి కేవలం 4.7 కిలోలు మాత్రమే ఉన్నాడన్నారు. ముందుగా ఎక్స్ రే చేసి చూస్తే ఊపిరితిత్తుల వద్ద అంతా తెల్లగా ఉంది. దాంతో సీటీ స్కాన్ లాంటి ఇతర పరీక్షలు కూడా చేసి చూసినప్పుడు అసలు సమస్య తెలిసింద న్నారు. నిజానికి ఇవన్నీ పుట్టక ముందునుంచే ఉంటాయని, బాబు పుట్టిన వెంటనే కూడా విపరీతమైన ఆయాసం ఉంటుందన్నారు. దురదృష్టవ శాత్తు తల్లిదండ్రులు ఇద్దరూ అంధులు కావడంతో వారు బాబు ఆయాస పడడాన్ని గుర్తించలేకపోయారు. బంధువుల్లో కూడా అప్పుడప్పుడు వచ్చివెళ్లేవారు కావడంతో వారూ సరిగా తెలుసుకోలేద న్నారు. చివరకు ఎవరో ఒక్క బంధువు మాత్రం అప్పుడప్పుడు ఆయాసం వచ్చేదని చెప్పారన్నారు. బాబు ఇక్కడకు రాగానే వెంటనే వెంటిలేటర్ మీద పెట్టి, అనంతరం కావల్సిన వైద్య పరీక్షలన్నీ చేసి డా.మనోహర్ గాంధీ, డా.గిరధర్‌ల సహకారంతొ చివరకు శస్త్రచికిత్స చేయడం ద్వారా అవయవాలన్నింటినీ అవి ఉండాల్సిన స్థానంలో పెట్టి మళ్లీ మూసేశామని తెలి పారు. బాబును దాదాపు మరో రెండు మూడేళ్ల పాటు జాగ్రత్తగా పరిశీలించు కుంటూ ఉండాలని, ఎప్పటికప్పుడు తగిన టీకాలు ఇప్పించడం, వైద్యులకు చూపించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు. సాధారణంగా ఇలాంటి కేసులు అప్పుడప్పుడు వస్తూనే ఉంటాయి గానీ, పుట్టిన వెంటనే తీసుకొస్తారని తెలిపారు. ఇలా మూడున్నర నెలల వయసు వచ్చిన తర్వాత తీసుకురావడం మాత్రం అరుదని, ఈ కేసులో తల్లిదండ్రులు అంధులు కావడం వల్ల తమ బిడ్డ పడుతున్న బాధ వారికి తెలియలేదన్నారు. దానివల్లే కొంత ఆలస్యం జరిగిందని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా బాబు మంచి ఆరోగ్యంగా ఉన్నాడని డాక్టర్ ఎ.మహేష్ వివరించారు.

జాతీయ ఉపాధి హామీ పథకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుత్తి: మండలంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా కరడికొండ గ్రామ సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛ సేవక్, జాతీయ ఉపాధి హామీ పథకం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామసభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీటీసీ తెగదొడ్డి లక్ష్మీదేవి, తెగదోడ్డి తిమ్మారెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం గ్రామీణ రైతంగం, రైతు కూలీలు సరైన అవగాహనతో ఉపాధి హామీ పథకాన్ని గ్రామ అభివృద్ధి కొరకు రైతాంగం కొరకు రైతు కూలీలు కుటుంబాల అభివృద్ధి కొరకు చేయవలసిన పలు ప్రత్యేక పనులు విశ్లేషించి పూర్తి కి నూరు శాతం యొక్క ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా గ్రామ స్వరాజ్యాన్ని కొరకు మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి వారి కలలు కన్న ఆశయాలను ప్రతి ఒక్క గ్రామ పౌరుడు గుర్తుంచుకొని సమాజ శ్రేయస్సు గ్రామీణ అభివృద్ధి తోపాటు వారి స్వయం కుటుంబ అభివృద్ధి చెందాలని, ఏపీఓ మద్దిలేటి ఎంపీటీసీ తెగ దొడ్డి లక్ష్మీదేవి భర్త తెగదొడ్డి తిమ్మారెడ్డి పేర్కొన్నారు, అనంతరం ప్రజా సమస్యల కొరకు అన్ని శాఖల అధికారుల తో నిరంతరం ప్రజాప్రతినిధిగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్య ఉన్న వెంటనే నాయకుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమానిలోగ్రామ సెక్రటరీ గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు బాచుపల్లి కరటికొండ గ్రామ ప్రజలు, గ్రామరైతులు, రైతుకూలీలు, మహిళలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-పుట్లూరు: మండల ఎంపీడీవో యోగా నంద రెడ్డిని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు అభినం దించారు. అనంత జిల్లా జ్యూరీ కమిటీ ఎస్‌హెచ్ ఎస్-24 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛత హీ సేవవా కార్యక్రమంలో జిల్లాలోనే ప్రతిభ చూపడంతో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎంపీడీవో యోగానంద రెడ్డికి అలలు వేసి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. ఎంపీడీవో యోగానంద రెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించి ఈ ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

దాతల సహకారంతో అన్నదానం

విశాలాంధ్ర-కణేకల్లు టౌన్: కనేకల్‌లో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో స్వామి వారి పేరు మీద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. స్వామివారికి ఉదయాన్నే గంగ పూజ, రుద్రాభిషేకం, బస్మాభిషేకం, మంత్రపుష్పం, ఆగ పూజ, పంచామృతా భిషేకాలు తదితరులు పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వీరేష్ స్వామి తెలిపారు. స్వామి వారి దర్శనం కు వచ్చిన దర్శనం చేసుకుని తరువాత భక్తులకు మధ్యాహ్నం పూట స్వామి వారి దేవస్థానం నందు వందలాది మంది భక్తాదులకు అన్ననైవేద్యాన్ని ప్రసాదంగా వడ్డిస్తారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తాదులు స్వామివారినీ దర్శించుకుని హర హర మహాదేవ శంభో శివ శంకర అంటూ నామం చేశారు.

కలెక్టరేట్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లో బుధవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో జాయింట్ కలెక్టర్ మొక్కలు నాటారు. తదనంతరం కలెక్టరేట్ లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జి మారుతి కి గోరంట్ల మండలంలోని జనసేన పార్టీ నాయకులు పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్, మండల కన్వీనర్ సంతోష్ , కార్యనిర్వాక కమిటీ సభ్యులు వెంకటేష్, గొల్ల అనిల్ కుమార్, నరేష్ యాదవ్, తిరుపాల్, రమేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

శ్రమదానం అలవాటు పరుచుకోవాలి

విశాలాంధ్ర-నల్లమాడ: విద్యార్థి దశ నుంచి శ్రమదానం అలవాటు చేసుకోవాలని స్వఛ్చభారత్ మండలం ఎంఆర్‌పి గంగాధర్ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని దొన్నికోట గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం సర్పంచ్ రాగినేని సరస్వతి నాయుడు అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పారిశుద్ధ్యం గ్రామ స్వచ్ఛతకు అహర్నిశలు కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత కుటుంబ పరిశుభ్రత ఇతివృతంగా కలిగిన స్వచ్ఛభారత్ అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో బాగా రాసినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈఓఆర్ డి.అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితం నేటి యువతకు ఆదర్శం అహింసా అనే ఆయుధంతో స్వాతంత్రాన్ని సంపాదించి మనకు అందించినటువంటి మహనీయులు గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పది కళాశాలలో అనంత వైద్య కళాశాలకు చోటు

విశాలాంధ్ర-అనంతపురం: సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు భారతదేశ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 10 కళాశాలను ఎంపిక చేసి రూ.25వేల నగదు ను అందించగా అందులో ప్రభుత్వం మెడికల్ కళాశాల అనంతపురంను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. స్వచ్ఛత ఈ సేవలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు ప్రశంస పత్రములను అందించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పైన అవగాహన కొరకు వైద్య విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,వ్యకృత్వ పోటీల విజేతలు డాక్టర్ రోనాల్డో, హర్ష శ్రీ విష్ణు,శ్రీ సాయి, పరిణిత సాయి, నిత్యశ్రీ, తరుణ్ లకు సర్టిఫికెట్లు మెడల్స్ అందించారు. హెచ్ఓడిలు, డాక్టర్లు, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య పరీక్ష

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు నాగళ్లి రాజు, ఆయన సతీమణి మాజీ ఎంపీపీ ఎస్ పుష్పావతి ఆధ్వర్యంలో గుండె జబ్బులకు సంబంధించి ఉచిత పరీక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అనంతపురం సవేరా ఆసుపత్రి గుండె జబ్బుల ప్రత్యేక నిపుణులైన వైద్యాధికారి రామ్ కుమార్ సహకారంతో గుండె సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఉచిత వైద్యపరీక్ష లునిర్వహించారు. ఈ నేపథ్యంలో ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మహాత్ముడు దేశానికి చేసిన సేవలను స్మరించుకొని అందరం ఆ మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలని నాగలి పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో నాగళ్లి మాట్లాడుతూ నేడు మానవుల జీవనసరిలిలో చోటు చేసుకుంటున్న మార్పులు, ఆహారపు అలవాట్లు పలు సమస్యలతో వివిధ రకాల ఒత్తిడికి లోనై గుండె జబ్బులు, ఇతర పలు రకాల వ్యాధులకు గురి అవుతున్నారని ఆయన చెప్పారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని పలు రకాల గుండె సమస్యలతో బాధపడుతున్న వారికి తమ వంతు చేయూతను అందించాలన్న సదుద్దేశంతో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు.

పరిశుభ్రత భావాలను నిత్యం కలిగి ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నగరంలోని కళ్యాణదుర్గం రోడ్‌లో ఉన్న కక్కలపల్లి కాలనీలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో మంగళ వారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్య క్రమంలో అనంతపురం ఎంపీ అంబికా అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థ సారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో రెండు వారాల నుంచి అందరూ చిత్తశుద్ధితో పాల్గొనడంతో అనంతపురం జిల్లాకి స్వచ్ఛత మే జన్ భాగీధారి అంటే పారిశుద్ధ్యంలో ప్రజల యొక్క భాగస్వామ్యంలో మొట్టమొదటి స్థానం రావడం చాలా గర్వకారణం అన్నారు. ఇందుకు జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు అందరికీ ఈ అవార్డుని అంకితం చేస్తున్నామన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రత భావన లను మనం అనునిత్యం కలిగి ఉండాలన్నారు. మన ఇల్లు, పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, ఇతర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అన్నారు. మనందరం పరిశుభ్రత వాలంటీర్‌గా ఉందామని, మహాత్మా గాంధీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయాలను పాటిద్దాన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా అంబికా లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ... మనందరినీ ఐక్యమత్యం చేస్తూ భవిష్యత్ కోసం స్వచ్ఛభారత్ నిర్మించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, స్వచ్ఛ ఆంధ్ర నిర్మించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడుతున్నారన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలు ప్రతినిత్యం పాటిస్తూ మన ప్రాంతాలను కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆనాడు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ అని నామకరణం చేసి అన్ని ప్రాంతాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, నీరు స్వచ్ఛంగా ఉండాలని ఆ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంద న్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వచ్ఛత పాటించాలని కార్యక్రమాలను జరుపుకుంటు న్నామన్నారు. జిల్లాకు "స్వచ్ఛత మే జన్ భాగీధారి అంశంలో మొదటి బహుమతిని కైవశం చేసుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందని, అధికారులు, అనధికారులకు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా నగర సంకీర్తన

విశాలాంధ్ర-ధర్మవరం: తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జరిగిన అపవిత్రం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పట్టణములో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయం నుండి దుర్గమ్మ ఆలయం వరకు నగర సంకీర్తన కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ నగర్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించ అర్పించడం అయినదని జనసేన పార్టీ వట్టణ అధ్యక్షులు అడ్డగిరి శ్యాం కుమార్ తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పెన్నహోబిలంలో వెలసిన శ్రీ ఉద్భవ లక్ష్మి అమ్మవారి ఆలయం నందు విజయ దశమి పండగను పురస్క రించుకొని శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రమేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన ఆలయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ వరకు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నట్లు తెలిపారు. 3వ తేదీ గురువారం ఆదిలక్ష్మి అవతారంలో 4న ధన లక్ష్మి,5 న ధాన్య లక్ష్మి, 6న సంతాన లక్ష్మి,7న మహాలక్ష్మి, 8న గజలక్ష్మి,9న విద్యా లక్ష్మి, 10న ధైర్య లక్ష్మి, 11న వీరలక్ష్మి,.12న విజయ లక్ష్మి రూపంలో భక్తులకు దర్శన మిస్తుందని, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని తెలిపారు.

నేటి నుండి పప్పు శనగ విత్తనం కొరకు రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-యాడికి: మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవ కేంద్రాలలో రబీలో పప్పు శనగ పంట వేయదల్చుకున్న రైతుల కొరకు ప్రభుత్వం నుండి రాయితీపై నేటి నుంచి పప్పు శనగ విత్తనాలు కొరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని మండల వ్యవసాయ అధికారి మ హబూబ్ బాష తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చేటప్పుడు రైతులు వారి ఆధార్ కార్డులు తప్పకుండా తీసుకురావాలి వ్యవసాయాధికారి మహబూబ్ బాష తెలిపారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-గుంతకల్: పట్టణం బహుజన సమాజ్ వాది పార్టీ కార్యాలయంలో బుధవారం ఛలో విజయవాడ కరపత్రాలు విడుదల చేశారు. విజయవాడలో ఈ నెల 9న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఎస్పీ నాయ కులు శ్రీనివాసరాజు, నరసప్ప, శివన్న, రామచంద్ర పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం మార్క్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల అంతపురం వారిచే డాక్టర్ నాగరాజు ,వినోద్ కుమార్, మహేష్, పూజిత, భాగ్యలక్ష్మి స్థానిక డాక్టర్ రామకృష్ణ పాల్గొని వైద్య శిబిరం నిర్వహించారు, ఈ శిబిరంలో దాదాపు 300 మంది కి వైద్య పరీక్షలు చేసి చికిత్సకు సంబంధించిన మందులు రోగులకు అందజేశారు, డాక్టర్లు గుండెకు సంబంధించిన రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

విజయవాడలో జరిగే మహాధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: విజయవాడలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లో ఈ నెల 9న నిర్వహించే మహాధర్నాను విజయ వంతం చేయాలనీ, ధర్నాకి సంబంధించిన కరపత్రం లను విడుదల చేయడం జరిగిందని ధర్మవరం బిఎస్పి ఇంచార్జి సాకే వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు జాతీయ స్థాయిలో కులగణన నిర్వహించి, బీసీ ల కులగణన నిర్వహించి జనాభానూ బట్టి పార్లమెంట్, అసెంబ్లీ లో సీట్లు ఇవ్వాలి అలాగే స్థానిక సంస్థ ఎన్నికలో కూడా కులాల దమాషా ప్రకారం సీట్లు కేటాయించాలి అని, రాష్ట్ర స్థాయిలో కులగనన ద్వారానే బీసీ లో ప్రమోషన్ లో రిజర్వేషన్ ఇచ్చి బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకోనిరావాలి, బీసీ ల జనాభా ఎంతో తెల్పాలని, భారతదేశం 1931 సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం లెక్కించిన కులాల వరి జనాభా తరువాత ఇంతవరకు కులగనన భారత ప్రభుత్వం నిర్వహించలేదు బ్రిటిష్ ప్రభుత్వం ముస్లీమ్, సిక్కు మైనారిటీ లతో బాటు నిమ్మ కులాలవరికి కూడా కులజనగణ బట్టి చట్టసభలో రాజకీయ ప్రతినిత్యం కల్పించింది అని తెలిపారు.బీసీల కుల జనగణన" చేయాలని చేస్తున్న డిమాండ్ ను పక్క దోవ పట్టించే కుట్రే తప్ప మరొకటి కాదు అని, నైపుణ్య గణన కూడా ఈ కుట్రలో భాగమేనని తెలిపారు. నైపుణ్య గణన చేసి "ఆదరణ పథకము" ద్వారా పనిముట్లు ఇస్తాం, మీ మీ వృత్తి పనులు మీరు చేసుకోండి, మాకు మాత్రం ఓట్లు వేయండనే తరహాలో చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళ్ళాలనుకొంటుంది అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సోదరులకు కల్పించిన రక్షణ చట్టం మాదిరిగానే బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తామని ఈ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది అని, మరి బీసీల మీద ఎనలేని ప్రేమే ఉంటే, అధికారం చేపట్టిన మొదటి మంత్రిమండలి సమావేశం లోనే ఒక రూపాయి కూడా ఖర్చు కాని ఈ చట్టాన్ని తేవాల్సి ఉంది అని తెలిపారు. మరి ఎందుకు ఇంత వరకు తేలేదు అని వారు ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉన్న 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గి దాదాపు 16,200 పదవులు పోవడానికి చంద్ర బాబు ప్రధాన కారకుడు అని, ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి 2013 జులైలో 34 శాతం ప్రకారం సర్పంచ్ ఎన్నికలు జరపడం జరిగిందన్నారు. వీరి ఐదు సంవత్సరాల కాలం 2018 జూలైలో ముగయగా, 2018లో సిఎంగా ఉన్న చంద్రబాబు గారు జరపాల్సి ఉండేదని, కాని ఈ 34 శాతంపై కోర్టుకు వెళ్లడం వల్ల ఎన్నికలు జరపలేద అని తెలిపారు. తరువాత అధికారం మారి సిఎంగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి కోర్టు 24 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపారు అని తెలిపారు. ఆ సందర్భంలో కోర్టుకు పోయిన జగన్ మోహన్ రెడ్డి దిగిన ఫోటోను వివిధ దినపత్రికల్లో వేయడం జరిగిందన్నారు జగన్ ఫోటో దిగిన అదే రెడ్డి చంద్రబాబుతో దిగిన ఫోటోను మరో పత్రికలో వేసి చంద్రబాబే కోర్టుకు వంపారని రాశారు అని తెలిపారు. ఈ విధంగా ఒకరిమీద ఒకరు వేసుకొని బీసీలకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. నిజానికి చంద్రబాబు 2018 జూలైలోనే ఎన్నికలు జరిపి ఉంటే ఇంతటి తీరని అన్యాయం బీసీలకు జరిగి ఉండేది కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు బీసీల మీద ప్రేమే ఉంటే బీసీల కుల జనగణన చేసి, బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీఎస్పీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహు సమాజ్ పార్టీ నాయకులు హరికుమార్, విజయ్, కళ్యాణి నాగభూషణ, రైతు సంఘం రామకృష్ణ, మంజుల నరేంద్ర, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అహింస మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహోన్నతుడు బాపూజీ

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వ మెడికల్ కళా శాల అనంతపురంలో జాతి పిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయం తిలను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు పూలమాలలతో నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ప్రిన్సిపల్ ఆఫీస్ సిబ్బంది లక్ష్మీనారాయణ, రవి, వెంకటేష్, ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: మహాత్మాగాంధీ జాతిపితకు మహనీయుని జయంతి సందర్భంగా కుల,మత, రాజ కీయాలకు అతీతంగా పట్టణంలో సేవా కార్య క్రమాలు బుధవారం నిర్వహించారు. మున్సిపల్ కమి షనర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా ముగింపు కార్య క్రమంలో భాగంగా కార్మికులతో కలసి రోడ్లు శుభ్రం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లి కార్జున, ఎమ్మెల్యే అల్లుడు ధర్మ తేజ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్వైపి రమేష్, షేక్ శర్మాస్వలి,మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్,ముదిగల్లు మంజునాథ్ రెడ్డి, డిష్ మురళి వీరితోపాటు వందలాది మంది నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం : మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్ర జయంతి తోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు హిందూపురం బిజెపి నాయకులు, దండు రోడ్డులో రూప వృద్ధాశ్రమం నందు కేక్ కట్ చేసి, అనంతరం బిస్కెట్స్ వండ్లు దుప్పట్లను అందించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా కార్యదర్శి తిరుమలేశ్, సీనియర్ నాయకుల వి. శంకర్, దివాకర్ నాయుడు, బండి కిష్టప్ప, మోహన్, సునీల్, బద్రి, ఛాలెంజ్ రాముడు, ఓబిసి జిల్లా నాయకులు సడ్లపల్లి కిష్టప్ప, నరేష్, ఉదయ్ కుమార్, మణికంఠ, లక్ష్మి నారాయణ, సురేష్, రామాంజి, నరసింహ మూర్తి పాల్గొన్నారు.

అగళి : తులసీదామ వృద్ధాశ్రమంలో బుధవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలతో పాటు గాంధీ జయంతి వేడుకలను బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ ఎన్ హనుమంతప్ప, స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చంద్రశేఖర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ ఆర్ హనుమంతప్ప, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగే గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.ఎల్ ఎంకప్ప, జిల్లా టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెలవాయి నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంధాలయంలో బుధవారం 155 వ మహాత్మా గాంధీ జయంతి జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారి మల్లికార్జున జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రజలు గ్రంధాలయ పాంకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోరంట్ల: పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ప్రమీల మూర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్.రఘునాథ్ గుప్తా అధ్యక్షతన గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేదర శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి,బోయ లక్ష్మీ నారాయణ షబ్బీర్, అధికారులు ఏపిఓ వరప్రసాద్, నరసింహులు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతినిపురస్కరించుకొని మండల టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మ ణ్యం,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్,పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి,బాలకృష్ణ చౌదరి ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి అజ్మతుల్లా, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఐద్వా, సిఐటీయూ నాయకులు, అంగనవాడీలు నివాళ్లర్పించారు.ఐద్వా డివిజన్ కార్యదర్శి లత, సిఐటీయూ నాయకులు, అంగనవాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క, అంగనవాడీలు లక్ష్మీ, తులసి, పద్మా, భారతి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని పంచాయితీ కార్యా లయం లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడు కలను పంచాయితీ ఈఓ ఎర్రిస్వామి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సర్పంచ్ పందు అనురాధ, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ హాజరయ్యారు. అనం తరం పంచాయితీ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జే సి నారాయణ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు వార్డ్ సభ్యులు గజ్జి బాలపెద్దయ్య, పేరం పరమేశ్వర రెడ్డి, దాసరి శ్రీధర్, ఎస్సీ సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, సచివాలయ సిబ్బంది, పంచా యితీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛతలో ప్రజలు భాగస్వాములు కావాలని ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచు లలిత, కార్యదర్శు గౌస్ సాహెబ్ తెలిపారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ ముగింపు ర్యాలీ కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.